

# వారి అవసరతలను గూర్చి ఆలోచన చేయుము

దీనిని నీవు ఒంటరిగా చేయనవసరము లేదు. ఇతరులకు సహాయము చేయుటకు ఆలోచన చేయుట నీకు అవసరమైన సహాయమును ఇవ్వగలదు.

మీ వార్డులో లేక శాఖలో, ఒక వ్యక్తికి, లేక ఒక కుటుంబానికి, వారి అవసరతలను బట్టి పరిచర్య చేయుటకు దేవుడు మిమ్మును పిలిచియున్నాడు. ఆయా అవసరతలేమిటో మీరే విధంగా తెలుసుకుంటారు? సంఘములో అటువంటి దృష్టిని కలిగియున్న ఆలోచన చేసే సూత్రము దానికి ముఖ్యమైనది.

ఏ విషయం గూర్చి ఆలోచన చేయాలో చర్చించిన తరువాత, మనం దానిని పరిశోధించగలము.

1. పరలోక తండ్రితో కలిసి ఆలోచన చేయుట.
2. నియమించబడిన వ్యక్తి మరియు కుటుంబముతో ఆలోచన చేయుట.
3. మన సహవాసితో కలిసి ఆలోచన చేయుట
4. మరియు ఒకే వ్యక్తి, లేక కుటుంబమునకు నియమించబడిన ఇతరులతో కలిసి ఆలోచన చేయుట.

మన నాయకులతో కూడా కలిసి ఆలోచన చేయుట ముఖ్యమైనది. నాయకులతో కలిసి ఆలోచన చేయుటతో పాటు ఆ ప్రక్రియలో పరిచర్యను గూర్చి ముఖాముఖి యొక్క పాత్రను గూర్చి లియహోనా యొక్క రాబోవు సంచికలోని వ్యాసం పరిశోధించనై యున్నది.

మనము దేనిని గూర్చి ఆలోచన చేయవలెను?

ఒకరికొకరు పరిచర్య చేయుటకు అవసరతలను అర్థం చేసుకొనుట ముఖ్యమైనది. కాని ఆ అవసరతలు ఏ రూపములను దాల్చగలవో, మరియు మనము కనుగొనగల అవసరతలను మించిన విషయాలు ఇంకా ఏవైనా మనం కనుగొనవలసియున్నదా?

అవసరతలు అనేక రూపాలలో రాగలవు. మనం సేవ చేస్తున్నవారు మానసిక, ఆర్థిక, భౌతిక, విద్యాపరమైన సవాళ్లను ఎదుర్కోవచ్చు. కొన్ని అవసరతలు మిగిలిన వాటికంటే ప్రాధాన్యమైనవి. కొన్నింటికి మనం సహాయం చేయగలము; మిగిలిన వాటికి ఇతరులనుండి సహాయమును మనమే సమకూర్చవలసియుంటుంది. తాత్కాలికమైన అవసరతలను తీర్చటానికి మనం చేసే ప్రయత్నాలందు, పరిచర్యకు మన పిలుపు, నిబంధన మార్గం వెంబడి ఇతరులు పురోభివృద్ధి చెందుటకు, మహోన్నత స్థితికి అవసరమైన యాజకత్వ విధుల కొరకు సిద్ధపడుటకును, వాటిని పొందుటకును సహాయపడుటను కలిపియున్నదని మనము మరచిపోరాదు.

ఒక వ్యక్తి యొక్క లేక కుటుంబము యొక్క అవసరతలను గురించి ఆలోచన చేయడానికి అదనంగా, వారి బలములను

తెలుసుకొనుటకు మనము వెదకాలి. వారికి సహాయం అవసరం లేని దేమిటి? ఇతరులను దీవించగలుగునట్లు, వారు కలిగియున్న సామర్ధ్యములు మరియు వరములు ఏవి? దేవుని రాజ్యమును నిర్మించుటకు, సహాయపడుటకు అవి ప్రత్యేకంగా ఎలా తగియున్నవి? అతడు లేక ఆమె అవసరతలను గ్రహించుటకు ఒక వ్యక్తి యొక్క బలములు ముఖ్యమైనవి.

పరలోకతండ్రితో కలిసి ఆలోచన చేయుట

పరలోక తండ్రి తన బిడ్డలతో మాట్లాడును అనునది మన విశ్వాసము యొక్క మూల సిద్ధాంతములలో ఒకటి (విశ్వాస ప్రమాణాలు 1:9 చూడుము). ఎవరైనా ఒకరికి పరిచర్య చేయు ఒక క్రొత్త పని మనకు అప్పగించబడినప్పుడు, మనము వారి అవసరతలు, వారి బలములను గురించి పరిజ్ఞానము మరియు అవగాహనను వెదకతూ పరలోక తండ్రితో ఆలోచన చేస్తూ ప్రార్ధన చేయాలి. ప్రార్ధన ద్వారా ఆలోచన చేయు ప్రక్రియ మనము పరిచర్య చేయు కాలమంతా కొనసాగాలి.

వ్యక్తులు మరియు కుటుంబాలతో ఆలోచన చేయుట

మనము సేవ చేయుటకు పిలవబడిన వ్యక్తులు మరియు కుటుంబాలను మనము ఎప్పుడు మరియు ఎలా సమీపించాలో పరిస్థితులను బట్టి మారవచ్చును, కాని, వారు ఏవిధంగా సహాయపడాలని కోరుతారో కలిపి, అనుబంధాలను నిర్మించడానికి మరియు వారి అవసరతలను గ్రహించుటకు వ్యక్తి మరియు కుటుంబముతో నేరుగా హితోపదేశము చేయుట. అర్ధవంతమైన అనుబంధము వృద్ధి చెందే వరకు కొన్ని ప్రశ్నలు వేచియుండాల్సినవసరమున్నది. దానిని చేయుటకు ఒక సరైన విధానము లేనప్పటికీ, ఈ క్రింది దానిని పరిగణించండి:

- ఏ విధంగా, ఎప్పుడు సంప్రదించుటకు వారు ఇష్టపడతారో కనుగొనుము.
- వారి అభిలాషలు, వారి నేపథ్యములను గూర్చి తెలుసుకొనుడి.
- మీరు ఏ విధంగా సహాయపడగలరో మీ సూచనలను తెలియచేయండి, మరియు వారి సూచనలను అడగండి.

నమ్మకం పెరిగే కొలది, వారి వ్యక్తి లేక కుటుంబాలతో అవసరతలను చర్చకు పరిగణించండి. పరిశుద్ధాత్మ ప్రేరేపించిన ద్వారా ప్రశ్నలు అడుగుము.[1] ఉదాహరణకు:

- వారు ఎదుర్కొనే సవాళ్లు ఏమిటి?
- వారి కుటుంబ లేక వ్యక్తిగత లక్ష్యాలు ఏమిటి? ఉదాహరణకు, కుటుంబ గృహ సాయంకాల సమావేశములు క్రమంగా నిర్వహించాలా, లేక మరింత స్వావలంబనగా ఉండాలా?
- వారి లక్ష్యాలు మరియు సవాళ్లతో మనము ఏ విధంగా సహాయపడగలము?
- వారి జీవితాలలో రాబోవు సువార్త విధులు ఏవి? సిద్ధపడుటకు వారికి మనము ఏవిధంగా సహాయపడగలము?

సహాయము స్పష్టంగా ఉండాలని జ్ఞాపకం ఉంచుకొనుడి, అవి, “ఈ వారంలో ఏ రాత్రిపూట మీకు మేము భోజనం తేగలము?” అస్పష్టమైన సహాయమిలా ఉండరాదు, “మేము మీకు ఏదైనా సహాయము చేయగలమేమో తెలియచేయండి” అన్నది అంత సహాయకరమైనది కాదు.

మన సహచరునితో కలిసి ఆలోచన చేయుట

ఒక వ్యక్తితోనో, కుటుంబంతోనో నీవు మాట్లాడినప్పుడు నీవు నీ సహచరుడు ఎల్లప్పుడు కలిసియుండకపోవచ్చు కనుక, ఒక సహవాసముగా మీరు ప్రేరేపణను పొందినప్పుడు కలిసి సమన్వయపరచి మరియు సంప్రదించుట ముఖ్యమైనది. పరిగణించుటకు ఇక్కడ కొన్ని ప్రశ్నలున్నాయి:

- ఒక సహవాసముగా మీరు ఎలా, ఎంత తరచూ ఒకరినొకరితో మాట్లాడుకుంటారు?
- కుటుంబము లేక వ్యక్తిగత అవసరతలకు పరిచర్య చేయుటకు మీ వ్యక్తిగత బలములను మీలో ప్రతీఒక్కరు ఏ విధంగా వినియోగించగలరు?
- వ్యక్తి లేక కుటుంబమును గూర్చి మీరు చివరిసారి మాట్లాడినప్పటి నుండి మీరు నేర్చుకొన్న విషయాలేవి, మీరు పొందిన అనుభవాలేవి మరియు మీరు పొందిన ప్రేరేపణలేవి?

నియమించబడిన ఇతరులతో కలిసి ఆలోచన చేయుట

మీరు పరిచర్య చేయుచున్న వ్యక్తి లేక కుటుంబమునకు పరిచర్య చేయుటకు నియమించబడిన ఇతరులతో కూడా అప్పుడప్పుడు మాట్లాడుట మంచిది.

సవాళ్ళను పరిష్కరించుటకు మాట్లాడుకొనుము

డెబ్బైది యొక్క ఎల్డర్ చి హాంగ్ (శామ్) వాంగ్ మార్కు 2 నుండి ఒక వృత్తాంతమును ఒక పక్షవాయువుగల వ్యక్తిని యేసు సమక్షంలోనికి ఏ విధంగా ప్రవేశపెట్టాలో గుర్తించుటకు కలిసి సంప్రదించుట నలుగురు వ్యక్తులకు దానిని ఏవిధంగా సాధ్యపరచిందో వివరించుటకు మన కాలమునకు అన్వయించారు.

“ఈ విధంగా జరగవచ్చును,” అన్నారు ఎల్డర్ వాంగ్. “నలుగురు వ్యక్తులు పక్షవాయువుగల ఒక వ్యక్తిని అతని గృహమునందు దర్శించుటకు వారి బిషప్ నుండి ఒక పనిని నెరవేర్చుచున్నారు, . . .ఇటీవలి వార్డు సలహామండలి సమావేశంలో, వార్డులోని అవసరతలను గూర్చి కలిసి సంప్రదించిన తరువాత, బిషప్ సంరక్షణ’ పనులను అప్పగించాడు. ఈ నలుగురు ఈ వ్యక్తికి సహాయపడుటకు నియమింపబడ్డారు. . . .

“[యేసు ఉన్న భవనము వద్దకు చేరుకున్నప్పుడు,.] చాలా నిండియున్నది. ద్వారము గుండా వారు లోపలికి

ప్రవేశించలేకపోయారు. వారికి సాధ్యమైన ప్రతీది వారు ప్రయత్నించియుండ వచ్చని నా నిశ్చయము, కానీ వారు వెళ్లలేకపోయారు . . . తరువాత ఈ వ్యక్తిని స్వస్థపరచుటకు యేసు క్రీస్తు వద్దకు ఎలా తీసుకొనిరావాలి----ఏమి చేయాలో వారు కలిసి ఆలోచన చేసారు . . . వారొక ప్రణాళికను ఆలోచించారు---సులభమైనది కాదు, కాని వారు దానిని ఆచరణలో పెట్టారు.

“. . . ‘వారు ఆయన ఉన్న చోట ఇంటికప్పును తొలగించారు: దానిని విరుగగొట్టిన తరువాత, పక్షవాయువుగల వ్యక్తి పరుండియున్న మంచమును లోనికి దించారు.’ (మార్కు 2:4). . . .

“... ‘యేసు వారి విశ్వాసమును చూచినప్పుడు, కుమారుడా, నీ పాపములు క్షమించబడియున్నవి’ అని పక్షవాయువుగల వానితో అనెను (Mark 2:5).”[2]

అమలుపరచుటకు ఆహ్వానం

పన్నెండు మంది అపోస్తలుల కూటమిలోని ఎల్డర్ డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్, “కలిసి ఆలోచన చేయము, లభ్యమయ్యే వనరులన్నీ వినియోగించండి, పరిశుద్ధాత్మ యొక్క ప్రేరణ కొరకు వెదకండి, ప్రభువు యొక్క నిర్ధారణ కొరకు అడుగుము, మరియు తరువాత నడుంకట్టి పనికి పూనుకొనుడి.

“మీకొక వాగ్దానం ఇస్తున్నాను: మీరు ఈ పద్ధతిని అనుసరించిన యెడల, ప్రభువు యొక్క విధానములో ఎవరికి, ఏమిటి, ఎప్పుడు, మరియు ఎక్కడ అందించవలెనో నిర్దిష్టమైన నడిపింపును మీరు పొందుతారు.”[3]

పరిచర్య చేయుటకు సందర్శించు సమయంలో ఒకరి నొకరు శ్రద్ధ తీసుకొనుట నేర్చుకొనుటకు సహాయపడుటకు “పరిచర్య సూత్రాలు” వ్యాసాలు ఉద్దేశింపబడినవి—సందేశాలుగా పంచుకొనుటకు కాదు. మనము సేవ చేయు వారిని మనము తెలుసుకోగలిగినప్పుడు, మన శ్రద్ధ మరియు కనికరముతో పాటు అదనముగా వారికి అవసరమైన సందేశమును తెలుసుకొనుటకు పరిశుద్ధాత్మ మనలను ప్రేరేపించును.

ఆలోచన చేయుట యొక్క శక్తి

“మీరు ఏదైన మెరుగుపరచాలని కోరినప్పుడు, దానిని గూర్చి ఆలోచన చేయాలి అని, పన్నెండుమంది అపోస్తలుల కూటమి యొక్క తాత్కాలిక అధ్యక్షుడు ఎం. రస్సెల్ బల్లార్డ్ అన్నారు. “మనము (చేసినప్పుడు), మనము ఆత్మీయ ఐకమత్యమును ఏర్పరుస్తాము, అది సహకారము లేక జతపరచబడిన చర్య ఫలితముగా హెచ్చించబడిన ప్రభావము లేక సాధన, దాని ఫలితము వ్యక్తిగతమైన భాగముల మొత్తము కంటే మిక్కిలి గొప్పది” (in R. Scott Lloyd, “Counseling with Councils Is Lord’s System, Elder Ballard Declares,” Jan. 11, 2017, ; “Strength in Counsel,” Ensign, Nov. 1993, 77).

అనుబంధాలను నిర్మించుట కూడా కలిసి ఆలోచన చేయుటలో ముఖ్యమైన భాగముగా ఉన్నది. లియహోనా ఆగస్టు 2018 సంచికలో 6 పేజీ, “అర్థవంతమైన అనుబంధాలను నిర్మించుట,” అనే పరిచర్య చేయు సూత్రముల వ్యాసమును కూడా చూడుము.

వివణలు


1. *Preach My Gospel: A Guide to Missionary Service* (2004), 183 చూడుము.
2. చి హాంగ్ (శామ్) వాంగ్, “Rescue in Unity,” *Liahona*, Nov. 2014, 14–15.
3. డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్, “Providing in the Lord’s Way,” *Liahona*, Nov. 2011, 55.


© 2018 by All rights reserved. Printed in USA. English approval: 6/17. Translation approval: 6/17. Translation of *Ministering Principles, September 2018.* Telugu. 15052 421